సభ్యులకు మాత్రమే

2012

జనవరి 2012 సంచిక 5, సంపుటి 1

శ్రీ రామ చంద్ర మిషన్®

India ECHOES ONE WORLD ONE HUMANITY


# నూతన సంవత్సర శుభాకాంక్షలు !



కొన్ని రోజులుగా మబ్బులతోనూ, తడి-తడిగానూ ఉన్న వాతావరణం తరువాత స్పష్టమైన ఆకాశంతో జనవరి 1, 2012 ఉషోదయం జరిగింది. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు వాతావరణంలో తాజాదనాన్ని తీసుకు వచ్చాయి. వినూత్నమైన నిబద్ధతతోనూ, విశ్వాసంతోనూ ముందుకు కొనసాగాలాని తమ ప్రియతమ గురువర్యుల దర్శనం క్షణకాలమైనా పొందాలన్న తపనతో ఉన్న  అభ్యాసీలతో ఆశ్రమం నిండిపోయి ఉంది. సత్సంగం ప్రారంభమయ్యే సమయం వరకూ నిర్మలంగా ఉన్న వాతావరణం ఆయన "దట్సాల్" అనగానే ఒక్కసారిగా మారిపోయి వర్షం కురవడం మొదలుపెట్టింది. తుంపరులతో మొదలై, క్షణాలలోనే భారీ వర్షంగా మారిపోయింది. దానితో మాస్టర్ గారు ధ్యానమందిరంలోనే ఉండి అందరితో కొంత సమయాన్ని గడిపారు. బిడ్డ మొదటి అడుగులు వేస్తున్నప్పుడు తల్లి ఏ విధంగా సహాయపడుతూ, బిడ్డ ఎదుగుదలను చూసి ఆనందిస్తుందో, అదే రీతిగా మాస్టర్ మనకు సహాయాన్నందిస్తూ, మన ప్రగతిని చూసి ఆనందిస్తారని సోదరులు చక్రపాణి తమిళంలో మాట్లాడుతూ ఇంకా ఇలా చెప్పసాగారు. మనం ఒకసారి ఎదిగిన తరవాత మన కాళ్ళపై మనం నిలబడగలమన్న నమ్మకాన్ని మొదటగా మాస్టర్ గారికి తెలియపరచడం మన కర్తవ్యం. అంటే మనం ఆధ్యాత్మిక పథంలో బాధ్యతాయుతమైన వ్యక్తులుగా తయారయ్యామని, ఇక మీదట మాస్టరుగారిని ఎంతమాత్రమూ ఇబ్బంది పెట్టమనీ, లేదా వారికి ఎలాంటి కష్టమూ కలిగించమనీ మనము వారికి తెలియచెయ్యాలి అని అన్నారు. ఆ తరువాత సోదరి నీహారిక వినిపించిన కవితలు అందరి హృదయాల్లోనూ మాస్టర్ గారి ప్రేమతో నింపేసాయి. వర్షం కురవడం ఇంకా ఆగనందున మాస్టర్ గారు కాటేజ్ కు వెళ్ళిపోయారు.

ఆ రోజంతా మాస్టర్ గారు మరింత శ్రమ తీసుకొని చాలా మంది అభ్యాసీలను వివిధ బృందాలుగా కలిశారు. రాత్రి భోజన సమయం అయ్యే సరికి ఆయన పూర్తిగా అలసిపోయినట్లు అక్కడ ఉన్నవారికి స్పష్టంగా కనిపించింది. అయినప్పటికీ భోజనం తరవాత కూడా కొంతమంది పిల్లలను కలుసుకొని, ఆయన విశ్రాంతి తీసుకోవలసిన సమయంలో కూడా తన ఆఫీస్ కు వెళ్ళి ఈమెయిల్స్ చూసుకుంటూ మరో అరగంట సమయం గడిపారు . ఆయనను చూసి మనం అనుకరించే విధంగా మాస్టర్ గారు సజీవ ఉదాహరణగా జీవిస్తున్నారు. మనం ఆయన "అడుగు జాడలలో నడుస్తున్నామా"? అని మనలను మనమే ప్రశ్నించుకోవాలి.

## బాబూజీ నుండి ప్రేమతో



డిసెంబర్ 22, 2011 బాబూజీ మహరాజ్ మాస్టర్ గారికి పంపిన సందేశం మాస్టగారిని తమ జీవనశైలిని మార్చుకోవలసినదిగా వేడుకుంటున్నట్లుగా ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని మాస్టర్ గారు తన ఉత్తరభారతదేశ పర్యటనను రద్దు చేసుకుని తనను చూడాలనుకునే వారికొరకు అందుబాటులో మనప్పాక్కంలోనే ఉంటానని మనందరికీ తెలియజేసారు. బాబూజీ మహరాజ్ సందేశంలోని కొన్ని వాక్యాలు –

"ఇన్ని సంవత్సరాలుగా నిన్ను నీవు ఎంతగానో అర్పించుకున్నావు. నీ జీవన శైలిని మార్చుకోవలసిన సమయం ఇది. ఎంతగానో అలసిపోయిన నీ భౌతిక శరీరం ఇక మీదట అలా కష్టపడడానికి ఎంతమాత్రం అనువైనది కాదు. నీ శరీరానికి వీలైనంత జాగ్రత్త కావాలి: దివ్య పురుషుడివైన నీకు ఇప్పుడు విశ్రాంతి, ప్రశాంతతా ఎంతో అవసరం.

నిన్ను నీవు ఇవ్వగలిగినంత సమర్పించుకున్నావు. నీకు ఇంకా ఏమి కావాలి? ఈ సమయంలో ప్రయాణాలు ఎంతమాత్రం అవసరం లేదు. నీ ఆరోగ్యం ఈ విధంగా క్షీణించడాన్ని మేము చూస్తూ ఉండలేము.  ఇది ఈ రోజు ఆదేశం; మాకు నీమీద గల అత్యంత ప్రేమను ఇలా వ్యక్తపరుస్తున్నాము. ఎందుకంటే, మాకు నీ క్షేమంకన్నా ఏదీ ముఖ్యం కాదు."

(Please refer to the original version in the English newsletter)



## మాస్టర్ గారి పర్యటన వివరాలు

### ముంబయి

మాస్టర్ గారు దుబాయ్ నుండి అక్టోబర్  22 న సేరుగా ఆశ్రమానికి వచ్చారు. మాస్టర్ గారు ఆశ్రమం గేటు దాటి నడచి వస్తూ ఉండగా  స్వరసంగీతాల మేళవింపుతో ఆయనను పలకరిస్తున్న పండగ వాతావరణం అంతటా అందరిలో వ్యాపించి ఉంది. సాంప్రదాయపూర్వక స్వాగతాన్ని స్వీకరించి, ఆయన క్రింది అంతస్థులో నిర్మించిన బుక్ స్టాల్, లైబ్రరీ లను, రెండవ



అంతస్థులో నిర్మించిన కొత్త కాటేజ్ ను ప్రారంభించారు. మాస్టర్ గారు చుట్టూ తిరిగి చూసి తన సంతృప్తిని వ్యక్తపరిచారు. ఆదివారం ఉదయాన సత్సంగాన్ని నిర్వహించడం కోసం ఆశ్రమంలో ఒక్క రాత్రి గడపడానికి ముందుగా నిశ్చయించినప్పటికీ, మూడు సత్సంగాలను నిర్వహించడానికి అనుకూలంగా మరో రోజు ఆశ్రమంలో గడిపాలని ఆ రోజు అర్ధ రాత్రి నిర్ణయించుకున్నారు.

ఆదివారం, అక్టోబర్ 23 ఉదయం 9 గంటలకు సత్సంగాన్ని మాస్టర్ గారు నిర్వహించారు. తరువాత తన ఆధ్యాత్మిక వారసుడు సోదరులు కమలేష్ పటేల్ ను పరిచయం చేస్తూ బాబూజీ మాటలను గుర్తుచేశారు, "నా తరవాత మరొకరు ఉంటారు" విధ్యార్థులకు టీచర్ ను ఎంపిక చేయు అవకాశం ఉండనప్పటికీ, టీచర్ నుండి వీలైనంత ఎక్కువ నేర్చుకోవడానికి ఉన్న అవకాశాన్ని సంపూర్ణంగా ఉపయోగించుకోవాలి" అని స్పష్టంచేశారు.

సోదరులు కమలేష్ పటేల్ అక్కడున్నవారిని ఉద్దేశించి మాట్లాడుతూ "మనం అభ్యాసులుగా మాస్టర్ గారు సిట్టింగ్ లో మనకిచ్చిన దానిని అనుభూతి చెందగలుగుతున్నామా, అనుభూతి చెందినదానిని స్వీకరించగలుగుతున్నామా, స్వీకరించిన దానిని నిలబెట్టుకుని ఆ స్థితిని మనతో తీసుకుపెళుతున్నామా" అని ప్రశ్నించారు.

సోదరులు కమలేష్ పటేల్ ప్రసంగం తరవాత ముంబై నుండి వచ్చిన అభ్యాసులు ఒక సాంస్కృతిక కార్యక్రమాన్ని ప్రదర్శించారు. సాయంకాలం 5 గంటలకు సత్సంగం తరువాత మరలా ఒక సాంస్కృతిక కార్యక్రమం జరిగింది. మాస్టర్ గారు యధాలాపంగా మాట్లాడుతూ అభ్యాసులకు 'మాయ' లో చిక్కుకుపోరాదని సలహానిచ్చారు. ఈ ఉచ్చు నుండి బయటపడడం ఎలా అని అడిగిన ప్రశ్నకు, కేవలం ప్రార్థన ఒక్కటే అటువంటి పరిస్థితి నుండి మనల్ని బంధముక్తులను చేస్తుందన్నారు.

## అహ్మదాబాద్

దీపావళి మరియు గుజరాత్ కొత్త సంవత్సరం సంధర్భంగా మాస్టర్ గారి పశ్చిమ భారత పర్యటన గుజరాత్ లోని అభ్యాసీలకు ఒక ప్రత్యేక బహుమతి అని చెప్పవచ్చును. మాస్టర్ గారు సాయంకాలనికి జోనల్ ఆశ్రమం చేరుకోసే సరికి సుమారు 500 మంది అభ్యాసులు ఆయనకు స్వాగతం పలికారు. కొద్ది సేపు విశ్రాంతి తీసుకుని సుమారు 3000 అభ్యాసులకు సత్సంగాన్ని నిర్వహించి సంక్షిప్తంగా మాట్లాడారు. భవిష్యత్తులో తన ఆధ్యాత్మిక వారసులైన సో. కమలేశ్ పటేల్‌ను పరిచయం చేయడమే తన పర్యటన యొక్క ముఖ్యోద్దేశమని తెలిపారు.

మరునాడు దీపావళికి సోదరులు కమలేష్ పటేల్ సత్సంగాన్ని నిర్వహించారు. సత్సంగం తరవాత సో. గురుప్రీత్ సింగ్ ఆలపించిన మధురమైన భజనలు కొన్ని అందరినీ ఒక అత్యున్నత పరమానంద భరితమైన స్థితికి తీసుకువెళ్ళాయి. సాయంకాలం ఆశ్రమం అంతా దీపాలతో దేదీప్యమానంగా వెలగిపోయింది. సుమారు వెయ్యి దీపాలను, విద్యుత్ దీపాలను ఆశ్రమమంతటా వెలిగించారు. సాయంకాల సత్సంగం తరవాత అహ్మదాబాద్ వడోధరా సెంటర్ నుండి వచ్చిన అభ్యాసులు సాంప్రదాయ గార్బా నృత్యాన్ని ప్రదర్శించారు. వాతావరణమంతా దివ్యప్రేమ అలల వలె ఉప్పొంగుతున్న భావనను అందరూ అనుభూతి చెందారు.

అక్టోబర్ 27 గుజరాత్ వారికి నూతన సంవత్సరం. ఆ రాష్ట్ర సాంప్రదాయాన్ని అనుసరిస్తూ మాస్టర్ గారి వద్దకు ముగ్గురు పిల్లలు ఉప్పు తీసుకుని 'సబ్రాస్' తో ఆయనకు శుభాకాంక్షలు తెలపడానికి వెళ్ళారు. ధ్యానమందిరానికి గోల్ఫ్ కారులో వెళుతూ దారి పొడవునా వరసక్రమంలో నిలబడి ఉన్న అభ్యాసులను పలకరించారు. సత్సంగాన్ని నిర్వహించి అహ్మదాబాద్ నుండి వచ్చిన ఒక జంటకు వివాహాన్ని కూడా జరిపారు.

### మాస్టర్ గారి సంభాషణలలో ఎంపిక చేసిన ఆణిముత్యాలు కొన్ని :

• తమను పరిచయం చేసుకుంటున్న అభ్యాసీతో మాస్టర్, ప్రియమైన వారికి, ఆత్మీయులకు పరిచయం చేసుకోవలసిన అవసరం లేదన్నారు.

• ఫలితాల గురించిన అడిగిన ప్రశ్నకు మనము పెరిగిన అభ్యాసుల సంఖ్య నుండి ఫలితాలను ఆశించడం తప్పిదం అవుతుందని, కేవలం హృదయపూర్వకంగా పని చేయడమే మన కర్తవ్యమని అన్నారు.

• జీవితంలో సౌకర్యాలను అనుభవించడం సరైనదా అని ఎవరో అడుగగా సౌకర్యాలు లేకుండా ఎవరూ జీవించలేరనుకొంటే అది అబద్ధం అవుతుందన్నారు, కానీ మనకు సౌకర్యాలు అందుబాటులో ఉన్నా కూడా






అహ్మదాబాద్


ఆనంద్


వడోదరా

ఆధ్యాత్మిక మార్గంలో వాటిని ఉపయోగించరాదు అని భావించినట్లయితే, అటువంటి వైఖరి కూడా పొరపాటే అవుతుంది. అందువల్ల మనం దేనినీ కూడా అంటిపెట్టికునే ఉండకుండా ఉంటూ అన్ని రకాల పరిస్థితుల్లోనూ సంతోషంగా ఉండాలని ఆయన స్పష్టం చేసారు.

సాయంత్రం సత్సంగం తరువత అహ్మదాబాద్ సెంటర్ వారు రెండు అందమైన కార్యక్రమాలను ప్రదర్శించారు. అందులో ఒకటి యోగి నార్సింగ్ మెహతా జీవితం పై ఒక నాటిక, మరొకటి వెలుగు దివ్వెతో నృత్యం. మాస్టర్ గారు ఈ కార్యక్రమాలను కాటేజ్ నుండి CCTV ద్వారా చూసి మెచ్చుకున్నారు. మాస్టర్ గారు ఎంతో సంతోషంగా కనిపించారు. ఈ కార్యక్రమాలను ప్రదర్శించిన యువతతో కొంత సమయాన్ని గడిపి, ఆ తరువాత విశ్రాంతి తీసుకున్నారు.

28 ఉదయం 6.30 గంటలకు సుమారు 1000 మంది అభ్యాసులతో కలసి మాస్టర్ గారు అక్కడనుండి ఆనంద్ కు బయలుదేరారు. ఆనంద్ నగరం అహ్మదాబాద్ కు 75 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఆరోజు ఆనంద్ లో సత్సంగాన్ని జరిపి ఒక సోదరుని ఇంట్లో విశ్రాంతి తీసుకున్నారు. గుజరాత్ ప్రశిక్షకులకు, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర కు చెందిన వివిధ కార్య నిర్వాహకులకు GST వర్క్ షాప్ ను నిర్వహించారు.

మాస్టర్ వడోధరాకు 29వ తేదీన ఆనంద్ లో సత్సంగాన్ని జరిపి బయలుదేరారు. వారాంతంలో నాలుగు రాష్ట్రాల నుండి సుమారు 2500 మంది అభ్యాసులు మాస్టర్ గారి సాన్నిధ్యంలో గడపడానికి వచ్చారు. 29 న సాయంకాలం సత్సంగాన్ని,

30 వ తేదీన ఉదయం, మధ్యాహ్నం సత్సంగాలను నిర్వహించారు. వడోడరా సెంటర్ నుండి వచ్చిన సోదరీలు రెండు నృత్యాలను ప్రదర్శంచగా పిల్లలు కూడా కొన్ని ప్రదర్శనలు ఇచ్చారు. నవంబర్ 1 వ తేదీన ఉదయం 7.30 నిమషాలకు మాస్టర్ గారు కాటేజ్ నుండే సత్సంగాన్ని నిర్వహించారు. ఆ తరవాత ఆయన అహ్మదాబాద్ కు చేరుకొని అక్కడ ఉండి నవంబర్ 2 వ తేదీ మద్యాహ్నం 3.20 కి చెన్నై బయలుదేరారు.



## చెన్నై

మాస్టర్ గారు సుదీర్ఘ పర్యటన అనంతరం చెన్నైకు తిరిగి వచ్చారు. ట్రాఫిక్ అంతరాయాల వలన ఆశ్రమానికి చాలా ఆలస్యంగా వచ్చిన ఆయన ఎంతో బడలికగా కనిపించారు. అయినప్పటికీ మరునాడు ఉదయం 6 గంటలకల్లా నిద్ర లేచి తయారయ్యారు." నాకు 5 గంటల కల్లా మెలకువ వచ్చింది. అలసి ఉన్నాను కాబట్టి 7 గంటల వరకూ నిద్ర పోదామని అనుకున్నాను కానీ అది అలసట కాదని కేవలం బద్దకం అని అనిపించి ఆ బద్దకాన్ని వదిలించుకుని లేచాను" అని చెప్పారు. ఆ వయస్సులో అంత దూర ప్రయాణాలు చేసి కూడా మాస్టర్ తన కాళ్ళ పై తాను నిలబడేందుకు బలాన్ని కూడతీసుకోవడానికి తన సంకల్పశక్తిని ఉపయోగించడమనేది మనకందరకీ గుణపాఠం.

తన గది కోసం, ఒమేగా స్కూల్ కోసం, సత్కోల్ ఆశ్రమానికి కోసం అంటూ ఈ పర్యటనలో ఆయన సేకరించిన పుస్తకాలను అన్నింటినీ విడి విడి గా పెట్టసాగారు. వాలంటీర్లు బుక్ టైటిల్ ను చదివి మాస్టర్ గారికి సహాయాన్నందించసాగారు. అవసరాన్ని, విషయానుబంధాన్ని దృష్టిలో ఉంచుకుని ఎంత క్షుణ్ణంగా పుస్తకాలను మాస్టర్ వేరు చేస్తున్నారో చూసే వారికి అర్ధం అవుతుంది.

నవంబర్ 5 కల్లా చెన్నై భారీ వర్షాలకు గుర్రై నీటి మట్టాలు పెరగడంతో వరదముంపుకు గురవుతామనే భయం కలగసాగింది.

లయన్స్ గేటు నుండి నీరు కాటేజ్ లోనికి రాసాగింది. గేటు లోనుండి నీరు లోనికి రాకుండా ఆపడానికి అభ్యాసీ సోదరులు ఇసుక బస్తాలను గేటుకు అడ్డంగా పెట్టారు. మాస్టర్ గారు ఆతృతతో ముందు జాగ్రత్త చర్యగా



పుస్తకాల అరలలో క్రింది వరసలో ఉన్న పుస్తకాలను తీసి అట్ట పెట్టెలలో ప్యాక్ చేసి ఎత్తైన ప్రదేశంలో భద్రపరచవలసినదిగా వాలంటీర్లకు ఆదేశాలనిచ్చారు.

నవంబర్ 7 సాయంకాలం మారిషస్ నుండి వచ్చిన అభ్యాసులతో సమావేశమయ్యారు. వారికి సిట్టింగ్ ఇచ్చిన తరువాత కొంత సమయం వారితో గడిపారు. ఆ సంధర్భంగా మాట్లాడుతూ "తాను అన్నింటినీ సాధించానని ఎప్పుడూ అనుకోకూడదు. ప్రతీదీ మరో దాని ప్రారంభానికి దారి తీస్తుంది. ఈ ప్రకియకు వాస్తవంగా ముగింపు అనేది ఉండనే ఉండదు" అని అన్నారు.

నవంబర్ 11 ప్రత్యేకమైన రోజుగా చెప్పవచ్చు ఎందుకంటే మాస్టర్ గారు ఆరోజు ఉదయం 9 గంటలకు సత్సంగాన్ని నిర్వహించి 13 పెళ్ళిళ్ళు చేశారు. తమ ప్రియతముని కళ్ళారా చూడాలని వచ్చిన అభ్యాసులతో ధ్యానమందిరం పూర్తిగా నిండి ఉంది. ఆ వాతావరణామంతటా ఆనందోత్సాహాలు వ్యాపించి ఉండడాన్ని ఎవరైనా అనుభూతి చెందగలరు. మాస్టర్ గారు ఎంతో ఉల్లాసంగా ఉన్నారు.

మాస్టర్ గారితో గడపాలని షాజహాన్ పూర్ నుండి వచ్చిన 25 –30 మంది అభ్యాసులను ఆయన కలుసుకున్నారు. మాస్టర్ గారు సిట్టింగ్ తో ఈ సమావేశాన్ని పారంభించారు. ఫలహారాలను అభ్యాసులకు ఏర్పాటు చేశారు. మాస్టర్ పరిపూర్ణమైన ఆతిధ్యాన్ని అందచేస్తూ అందరూ ఫలహారాలు తీసుకున్నదీ లేనిదీ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అభ్యాసులు పదే పదే మాస్టర్ గారిని షాజహాన్ పూర్ రావలసినదిగా అడిగారు. అందుకు మాస్టర్ గారు సమాధానమిస్తూ," నేను తప్పక వస్తాను అని అన్నారు. మాస్టర్ గారు అంతకు మునుపే షాజహాన్ పూర్ తో కలిపి ఉత్తరప్రదేశ్ లోని అనేక ప్రాంతాల పర్యటనకు ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు. అయినప్పటికీ వారానికి కనీసం మూడు సార్లయినా ఆయన అస్వస్థత కు గురి అయ్యారు. దాని ఫలితంగా పర్యటనలన్నింటినీ రద్దు చేసుకుని మనప్పాక్కంలోనే ఉన్నారు.

ఒక రోజు ఉదయం తన సమీపంలో కూర్చుని ఉన్న అభ్యాసులందరికి సిట్టింగ్ ఇవ్వబోతూ ఇలా అన్నారు, "ప్రలోభానికి, దురాకర్షణకు లొంగకుండా ఉండాలంటే ఒకే ఒక మంచి మార్గం ఉంది. అదేమంటే ప్రలోభాన్ని గురిచేసే ప్రదేశానికి దూరంగా ఉండడమే. నీకు జిలేబీ తినాలనే ప్రేరణ కలిగి ఉన్నావనుకో, నువ్వు జిలేబీ షాప్ లో ఉంటే కనుక నువ్వు తప్పని సరిగా జిలేబీని తినాలనే ప్రలోభానికి గురి అవుతావు. కాబట్టి, ప్రలోభాన్ని గురిచేసే ప్రదేశాలకు దూరంగా ఉండడమే ఉత్తమమైన పద్దతి".

నవంబర్ 27 భారీగా వర్షం కురుస్తున్నప్పటికీ మాస్టర్ గారు సిట్టింగ్ ఇవ్వడానికి సిద్ధమయ్యారు. ఆశ్రమానికి వరద ముంపు సమస్య అధికమవ్వడంతో మాస్టర్ గారు ఆందోళనగా ఉన్నారు. "ఈ ఆశ్రమాన్ని నిర్మించే సమయానికి నావద్ద ఇంకా డబ్బులు ఉండి ఉంటే ఈ ఒక్క భవనమే కాకుండా అన్నింటినీ కొన్ని అడుగుల ఎత్తున నిర్మించి ఉండేవాడిని" అని అన్నారు. ఇలా ఆయన వివరిస్తూ ఉంటే వారిలోని నిరాడంబరతని, స్వచ్చతను మనము అనుభూతి చెందగలము.

అమెరికా నుండి ఈ మధ్యనే పెనుతిరిగి వచ్చిన ఒక అభ్యాసీ జంట మాస్టర్ ను కలిసారు. మాస్టర్ గారు ఆ అమ్మాయిని ఇలా అడిగారు, "వెనక్కి రావాలనే నిర్ణయం పట్ల నువ్విప్పుడు సంతోషంగా ఉన్నావా"? ఆ అమ్మాయి స్పందిస్తూ, "నేను చాలా సంతోషంగా ఉన్నాను మాస్టర్", అని అంది. "అక్కడ మీరు డబ్బుని పొందితే ఇక్కడ ఆనందాన్ని పొందుతారు. డబ్బు, సంతోషం ఎప్పటికీ పక్క పక్కన కలసి ఉండవు" అని మాస్టర్ గారన్నారు.

మాస్టర్ గారు గాయత్రిలో అక్టోబర్ 29 నుండి డిసెంబర్ 2 వరకూ ఉన్నారు. శుక్రవారం సాయంకాలం ఆయన బీచ్ కు వెళ్ళారు కానీ ఊపిరి తీసుకోవడం కష్టమనిపించిన కారణంతో ఇంటికి తిరిగి వచ్చి విశ్రాంతి తీసుకున్నారు.

డిసెంబర్ 3, 2011; మాస్టర్ ఆశ్రమానికి సుమారు ఉదయం 9.15 నిముషాలకు వచ్చారు. "మహాభారత్ కథ" డి వి డి ఒకటి ఆయన వద్దకు వచ్చింది. ఆ ఇతిహాసకావ్యం రెండవ భాగం అది. తొలిసారి మహాభారత్‌ను చిత్రీకరించినప్పుడు వదలివేసిన ఎన్నో కథాభాగాలు దీనిలో ఉన్నాయి. దీనిని చూసేందుకు మాస్టరుగారు ఎంతో ఆసక్తి కనపరిచారు.


దాదాపు 300 మంది అభ్యాసులు గుజరాత్ నుండి మాస్టర్ గారితో గడపాలని డిసెంబర్ మొదటి వారంలో చెన్నై వచ్చారు. ఒక రోజు సాయంకాలం ఇటలీ నుండి వచ్చిన ఇరవై మంది అభ్యాసులు సత్సంగం తరవాత మాస్టర్ గారిని కలవాలనే ఉద్దేశ్యంతో కాటేజ్ హాల్ లో నిరీక్షించసాగారు. వాళ్ళు ఎంతో ఓపికగా వేచి ఉండడంతో అక్కడ వాతావరణంలో ఆ మార్పు కనపడసాగింది. మాస్టర్ గారు ఆఫీసు కు వెళ్ళి పని చేసుకోవడానికి సిద్దమై ఉన్నారు కానీ తన ఆలోచనను విరమించుకుని బెడ్రూమ్ నుండి బయటకు వచ్చి హాల్ లో కూర్చుని ఇటలీ నుండి వచ్చిన అభ్యాసులతో మాట్లాడసాగారు. వారితో కాసేపు మాట్లాడిన తరవాత అక్కడున్నవారికి సంతోషాన్ని కలిగిస్తూ సిట్టింగ్ ఇచ్చారు.

వారాంతపు 10–11 తేదీలలో 'Heart Speak' పై జరిగిన వర్క్ షాప్ మాస్టర్ గారికి ఒక ప్రశ్నను తెచ్చి పెట్టింది. "హృదయం నుండి మాట్లాడమంటే, దాని అర్థం మాట్లాడడానికి మనము ముందుగా తయారవ్వకుండా, అప్పటికప్పుడు అక్కడ మాట్లాడాలని అర్థమా?" అనేది ఆ ప్రశ్న. ఏ ప్రసంగానికైనా ముందుగా తయారుకావడం అతి ముఖ్యం. ఒకటి రెండు రోజుల ముందుగా ఆ అంశం నీ మనస్సులో స్థిరపడేటట్లుగా చేయాలి. పాశ్చాత్యులు చేసేటట్లుగా చెప్పవలసిన ముఖ్యాంశాలను రాసి పెట్టుకోవద్దు. అది పదాల అల్లికను కఠినతరం చేసి మార్చలేని విధంగా చేయడంతో మాటల్లో సహజత్వాన్ని కోల్పోతాము. అందుకు బదులుగా మీ అంతరంగంలో అంశాన్ని భద్రపరచి అది లోపలనుండి వచ్చేటట్లుగా సంసిద్ధతతో తయారయ్యి ఉండాలి. సమయానికి మీరు మాట్లాడాల్సి వచ్చినప్పుడు మీరు హృదయం నుండి మాట్లాడగలుగుతారు. హృదయం నుండి మాట్లాడడమే సరిపోదు. ఆ మాటల్లో తన జీవాన్ని ఉంచాలి.

15 ఉదయం కేవలం ఒంగోలు నుండి వచ్చిన అభ్యాసులకు సత్సంగాన్ని నిర్వహిచడానికి మాస్టర్ గాయత్రి నుండి వచ్చారు.

డిసెంబర్ 19, 2011: సౌత్ ఆఫ్రికా, ఓషియానియా నుండి సెమినార్ కు వచ్చిన అభ్యాసులు ఆశ్రమంలో ఉన్నారు. మాస్టర్ గారు వారిలో చాలా మందిని ఉదయం ఎనిమిది గంటల నుండి పదకుండున్నర గంటల వరకూ





కలుసుకున్నారు. అలసి ఉన్నప్పటికీ అందరినీ కలవాలని మాస్టర్ భావిస్తూ 350 మందిలో నేను ఇప్పటికే 300 మందిని కలుసుకుని ఉంటాను" అని హాస్యంగా అన్నారు. మరలా సాయంకాలం దాదాపు యాభై మంది వచ్చి హాల్ లో ఆయన కోసం ఎదురుచూడసాగారు. మాస్టర్ గారు ఆఫీస్ రూమ్ నుండి బయటకు వచ్చి అక్కడ ఆయన కొసం వేచి ఉన్నవారిని చూసి, "దయచేసి, కాసేపు ఓపికగా ఉండండి. నేను కొంత సేపట్లో వస్తాను" అని అన్నారు. మాస్టర్ గారు తరవాత వచ్చి అందరకీ సిట్టింగ్ ఇచ్చారు. హాలులో సుమారు గంట సేపటినుండి సహనంతో ఎదురుచూస్తున్న వారందరికీ ఇది ఒక గొప్ప అనుభూతి.

డిసెంబర్ 24, 2011: మాస్టర్ ఆశ్రమానికి వచ్చి బయట ఎండలో కూర్చున్నారు. బాబూజీ మహరాజ్ నుండి తాజాగా అందుకున్న సందేశాన్ని గురించి ఆయన మాట్లాడసాగారు. తాను చేయబోయిన పర్యటనకుఎలా ప్రణాళికను సిద్ధం చేసుకున్నది వివరిస్తూ, టిక్కట్లు బుక్ చేయాలని నిర్ణయించుకొనేసరికి ఈ సందేశం వచ్చిందని, తన గురుదేవుల ఆదేశానుసారం విధేయతతో తన పర్యటనలనన్నింటినీ రద్దు చేసుకున్నానని అన్నారు.

క్రిస్మస్ సంధర్భంగా అభ్యాసుల బృందం ఒకటి మాస్టర్ కాటేజ్ లో కూర్చుని క్రిస్మస్ గీతాలను పాడసాగారు. వాళ్ళు పాడడం మొదలుపెట్టగానే అందరికీ ఆనందాన్ని కలిగిస్తూ ఆ పాటను కూనిరాగం తీస్తూ మాస్టర్ తన బెడ్ రూమ్ నుండి బయటకు వచ్చారు. మాస్టర్ ఇలా అన్నారు, "ఈ పాటను నేను క్రిందటి సారి క్రైస్ట్ లో విన్నాను". ఆయన అక్కడే కూర్చుని అక్కడున్నవారితో కొంత సమయాన్ని గడిపారు. పాటలు పాడిన వారందరకూ మిఠాయిలను పంచారు.

క్రిస్టమస్ పర్వదినాన మాస్టర్ మెడిటేషన్ హాల్ కు వెళ్ళారు. ఎరుపు, తెలుపు రంగుల దుస్తులు ధరించిన పిల్లలు దారి పొడవునా నిలబడి ఉన్నారు. తన గోల్ఫ్ కారులో నెమ్మదిగా వెళుతూ అందరినీ కలుసుకున్నందుకు మాస్టర్ చాలా సంతోషంగా ఉన్నారు.

డిసెంబర్ 24, 2011: తన ప్రయాణాలపై ఈ మధ్యనే విధింపబడిన నిర్బంధాలను అనుసరించి, తనకు తీరిక ఉన్నప్పుడు ఉదయం 9 గంటలకు సత్సంగాన్ని నిర్వహించడానికి మాస్టర్ నిర్ణయించారు. తాను బయటకు వచ్చి అందరినీ ధ్యానమందిరంలో కలుస్తానని ప్రతీ ఒక్కరూ తనను అక్కడే కలవడానికి ప్రయత్నం చేయాలని సూచిస్తూ, కాటేజ్ వద్ద గుమిగూడవద్దంటూ ఈ విషయాన్ని పదే పదే అందరికీ తెలియచేశారు.

ఉదయం సత్సంగం తరవాత ఒక రోజు, మాస్టర్ బయట ఎండలో కూర్చుని చాలా సేపు మాట్లాడారు.

50 ఏళ్ళు పై బడిన తరవాత సంకల్పశక్తి ఎందుకు విఫలమవుతుంది"? ఎందుకంటే మన స్వీయ పురగతికి సంకల్ప శక్తిని ఉపయోగించవలసినప్పుడు మనమలా చేయకుండా కోరికలను తీర్చుకోడానికి దానిని ఉపయోగించినందున మన సంకల్పశక్తి బలహీనమవుతుంది." ఆందుకు ఉదాహరణగా పిల్లవానిని తెలుపుతూ, "పిల్లవాడిని బొమ్మల కొట్టుకు తీసుకు వెళ్ళి, నీ కోరికలను అదుపులో పెట్టుకో అని చెప్పలేవు". తన వ్యక్తిగత విషయాన్ని ఉదాహరణగా కూడా చెపుతూ ఒక సంవత్సరం క్రిందట వరకూ రాత్రుళ్ళు ఆలస్యంగా పడుకోవడం కారణంగా ఉదయాన్నే తాను నిద్ర లేవలేక పోయేవాడినని కానీ తరవాత దాన్ని ఎలాగైనా వదలుకోవాలని నిర్ణయించుకున్న తరవాత ఈ మధ్య కాలంలో 4.30 – 5 గంటల మధ్య సమయంలో నిద్ర లేవగలుగుతున్నానని చెప్పారు. "నా వయస్సు వానికి జవసత్వాలు అన్నీ ఊడిగి ఉంటాయి. నా సంకల్ప శక్తిని ఇంకా కొనసాగిస్తూ ఉన్నాను అనేది మాత్రం వాస్తవం. క్రమబద్ధంగా ఒకటి రెండు సిట్టింగ్ లు, ఒకటి రెండు ప్రిఫెక్ట్ సిట్టింగులు, ఒక సత్సంగం, అన్నీ కూడా ఉదయాన ఇస్తున్నాను. ఆ తరవాత నా ఈ మెయిల్ లను చూసుకుంటాను. అవి ప్రతీసారి దాదాపు 40 వరకూ ఉంటాయి అని అన్నారు .

తూర్పు సముద్ర తీరాన్ని దాటిన తుఫాన్ చెన్నై పట్టణానికి భారీ వర్షాన్ని, విపరీతమైన ఈదురు గాలులను తెచ్చింది. ఆశ్రమ పరిసరాలన్నీ పూర్తిగా తడిసి నీళ్ళల్లో నాని ఉన్నాయి. వరద రావడానికి అవకాశం కూడా ఉంది. మనపాక్కానికి అభ్యాసుల రాక ప్రారంభమయ్యింది. మనపాక్కం రావద్దని అభ్యాసులకు వెంటనే ఒక సర్క్యులర్ ను పంపడం జరిగింది. అదృష్టవశాత్తూ తుఫాన్ దాటిపోయి అంతా వెంటనే సర్దుకుంది.







## మారిషస్ అభ్యాసులకు సెమినార్

నవంబర్ 7 –14, 2011

నవంబర్ 6 తేదీన మారిషస్ నుండి 27 మంది అభ్యాసులు, 8 మంది పిల్లలు మనపాక్కం ఆశ్రమానికి చేరుకున్నారు. 7 వతేదీన సాయంకాలం మాస్టర్ గారు వారిని తన కాటేజ్ వద్ద కలిసి 4.45 కు సిట్టింగ్ ఇచ్చారు. ఆ తర్వాత స్నాక్స్, టీ అందరికీ అందించారు.

అభ్యాసీలందరూ సెమినార్ సంధర్భంగా రెండు సార్లు వ్యక్తిగతసిట్టింగ్ లను తీసుకున్నారు.

8–13 వరకూ జరిగిన సెమినార్ లో భాగంగా వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే అంశాలు, సామూహిక చర్చలు జరిగాయి. సహజమార్గ సాధనపై శిక్షణా బృందం, సోదరి డాలి చూపిన ప్రజంటేషన్లు, ఎంతో ఫలవంతంగా ఉన్నాయి. గ్రూప్ డిస్కషన్లో పాల్గొని అంశాలపై తమ అవగాహనను పంచుకునే అవకాశం ప్రతీ ఒక్కరికీ లభించింది. విభిన్న గ్రూప్ లవారు తమ తమ ప్రజంటేషన్లను చూపారు. సాయంకాలం మాస్టర్ గారి వీడియో ప్రసంగాలను ప్రదర్శించేవారు.

సోదరులు వి. కన్నన్, ఎ .పి. దొరై, కమలేష్ పటేల్ లు మాట్లాడుతూ సహజమార్గం పై అవగాహనను మరింతగా పెంచారు. ప్రేరణ పొందిన అభ్యాసీలు తమ వికాసానికి, మారిషస్ లో సహజమార్గ వ్యాప్తికి చర్యలు తీసుకుంటామని అన్నారు. సోదరులు శరత్ హెగ్డే కమ్యునిటీ బిల్డింగ్ పై ఒక ప్రజంటేషన్ చూపి మారిషస్ లో ప్రారంభించవలసిన మొదటి కార్యక్రమాలను చర్చించి వాటిని ఆమోదించారు.

సోదరులు. కమలేష్ పటేల్, ఇంటికి తిరిగి వెళ్ళేంతవరకూ తమ ఆధ్యాత్మికోన్నత స్థితిని ఎలా నిలబెట్టుకోవాలి అని చాలా మంది అభ్యాసీలు అడుగుతుంటారు అని తన ప్రసంగంలో అన్నారు. తమ స్థితి పెరిగేటట్లు చేయాలి అని సూచించారు. మాస్టర్ గారు మన హృదయాలలో ఆధ్యాత్మికమూలధనాన్ని పెట్టుబడిగా పెట్టారు, దాన్ని మనము మరింతలుగా చేయాలి. మన స్థితి వృద్ధి చెంది అది మన ఆలోచనలలో, మాటలలో, చర్యలలో వ్యక్తం అవ్వాలి. మిషన్లో కొత్త అభ్యాసిని తీసుకు వచ్చి వారితో కలసి ముందుకు నడవవలసిన బాధ్యత ప్రతీ అభ్యాసీ పై ఉంది.

నవంబర్ 14 న అభ్యాసులు మాస్టర్ గారిని కొద్ది సేపు కలిసారు. మాస్టర్ గారు వారికి వీడ్కోలు పలికారు. మారిషస్ కు తన వయస్సు కారణంగా రాలేనని కానీ "మీతో పాటూ నన్ను తీసుకు వెళ్ళండి. నేను చెప్పింది మీకు అర్థం అయ్యిందనుకుంటాను అని అభ్యర్ధనగా అన్నారు. అన్ని వేళలా మనం కేవలం వారితో ఉండాలనే విషయాన్ని ఇది గుర్తు చేస్తోంది.

## ఒషియానియా, సౌత్ ఆఫ్రికా సెమినార్

డిసెంబర్ 16 –22 , 2011

"నేను ఎప్పుడూ ఆయనకు చెందినవాడినే, కానీ ఆయన నా వారై ఉన్నారా?" వచ్చి రెండు రోజులు అయినప్పటికీ సెమినార్ లో పాల్గొనేవారు మాస్టర్ గారిని చూడనేలేదు కానీ నీలో చూసుకుని వారి సాన్నిధ్యాన్ని అనుభూతి చెందు అన్న సందేశం నిశ్శబ్దంగా వారికి అందింది. వారిని నీలో అన్వేషించు అన్న మాటలకు నిజమైన అర్ధాన్ని ఈ అంశం బయటపెట్టి మనము, "వారిని పూర్తిగా నా వారిగా నేను అంగీకరించానా?" అని ప్రశ్నిస్తోంది.

ఆదివారం 18 తేదీన మాస్టర్ సత్సంగాన్ని నిర్వహించారు. తరవాత ప్రేరణ పొందిన అనేకమంది వక్తలు మాట్లాడిన ప్రసంగాలతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. సోదరులు. సంతోష్ 'Heart Speak' పై మాట్లాడారు. వేరే ఆలోచనలేమీ లేకుండా మాస్టర్ గారు తనకున్న భవిష్య, అంతర్ దృష్టిని అందరూ కలిగి ఉండాలని కోరుకుంటారు అని కూడా చెప్పారు. మరునాడు సోదరులు. కృష్ణ "సోదరభావం" గురించి మాట్లాడుతూ మాస్టర్ గారి భావాలకు మన ప్రతిస్పందన ఎంత ముఖ్యమో వివరించారు.

డిసెంబర్ 21 న మాస్టర్ గారు ఆస్ట్రేలియా, న్యూజీల్యాండ్ AGM తో కలిసారు. జాతీయతల అడ్డుగోడలను మనము తొలగించి ఒక్కటిగా మారాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ఊహను, వాస్తవాన్ని సూచిస్తూ ఆస్ట్రేలియా సముద్రతీరం గుండా ప్రయాణం చేయాలని అనుకుంటాను కానీ వయస్సు పై బడిన కారణంగా ప్రయాణం చేయలేనని అన్నారు. కాబట్టి మన జీవితాలలో ఊహ అంటే ఏమిటి వాస్తవం అంటే ఏమిటి అనేవి తెలుసుకోవాల్సిన అవసరం మనకున్నదని అన్నారు. మాస్టర్ గారు వారితో కలసి రాత్రి భోజనం చేశారు. వారందరికీ ప్రత్యేకంగా బర్గర్లు, చిప్స్ ఏర్పాటు చేశారు.

ఒషియానియా, సౌత్ ఆఫ్రికా యూత్ సెమినార్– 80 మంది యువతకు "వారి అడుగుజాడలలో ప్రయాణం" అనే అంశం పై సెమినార్ ను డిసెంబర్ 17–20 తేదీలలో ఏర్పాటు చేశారు. న్యూజీల్యాండ్, ఆస్ట్రేలియా, సౌత్ ఆఫ్రికా, భారతదేశం నుండి కొందరు ఇందులో పాల్గొన్నారు.

నాలుగు రోజుల సెమినార్ లో ప్రసంగాలు, కార్యక్రమాలు, సత్సంగాలు ఉన్నాయి. చివరి రోజున ప్రతీ గ్రూప్ స్కిట్, పాటను పాడడం లేదా ఏదో ఒక యాక్టివిటీ ను చేపట్టడం జరిగింది. ప్రతీ ఒక్కరూ తమ భావాలను అందరితో పంచుకోడానికి హార్ట్ టు హార్ట్ ప్రసంగం సహాయపడింది. అందరం ఒక్కటే అన్న భావం అందరిలో కలిగింది. సెమినార్ లో పాల్గొన్న యువత అందరితో కలసి వారి భావాలను, ఆలోచనలను పంచుకోడానికి అవకాశం లభించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఆయన మనలను ఎలా తయారు అవ్వాలని కోరుకున్నారో అలా తయారుకావడం, కలసికట్టుగా ప్రేమతో పని చేయడంపై మన దృష్టి ఉండాలి.



## ఇన్టెరేక్టివ్ సెషన్స్

అక్టోబర్ 28, 2011 రాంచీ సెంటర్ అభ్యాసులు ఒక ఇన్టరేక్టివ్ సదస్సును ఏర్పాటు చేశారు. అభ్యాసులు మూడు గ్రూప్ లుగా ఏర్పడి రాంచీ లోని అభ్యాసుల సంఖ్యను, నాణ్యతను మెరుగుపరచే పద్ధతులను గురించి చర్చించారు. గ్రూపులు తీసుకొవలసిన చర్యలను సూచించాయి. క్రమం తప్పకుండా వ్యక్తిగత సిట్టింగ్ లను తీసుకుటూ, సత్సంగాలకు హాజరవుతూ, భండారాలకు నియమానుసారంగా వెళుతుండాలని నిర్ణయించారు. సరైన ప్రణాళికతో, నిర్వహణతో రోజంతా కార్యక్రమాలను నిర్వహిస్తూ, హౌస్ గేదరింగ్స్ ను కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సోదరులు రాకేష్, సోదరి కంచన్ లు "ప్రేమతో సేవ" అనే అంశం పై మాట్లాడారు.

## హోమ్ గేదరింగ్స్

### దుర్గాపూర్, పశ్చిమ బెంగాల్



నవంబర్ 13, 2011 దుర్గాపూర్ లో నివాసముండే సోదరి అనితా జైన్, సోదరులు అరుణ్ లాథియా, పరిమల్ ఇతర అభ్యాసులు సహజమార్గ సాధన, అలానే అభ్యాసుల నాణ్యతా వృద్ధికొరకు చేయవలసిన పనులు అనే విషయాలకు సంభందించిన అంశాలపై చర్చలు జరపగా ఎన్నో ప్రశ్నలు వెలికివచ్చాయి. ఆన్నింటినీ ప్రభావవంతంగా వివరించారు. మాస్టర్ గారి దివ్యకృపతో, ఆకాంక్ష గల అభ్యాసులు చర్చలో పాల్గొనడంతో ఈ హోమ్ గేదరింగ్ ఎంతో సంతృప్తిని కలుగచేసింది.

### నాసిక్, మహారాష్ట్ర

డిసెంబర్ 8, 2011 సోదరులు సునిల్ చంద్రన్ ఇంట జరిగిన సమావేశానికి ఆర్మీ ఆఫీసర్లు, వారి సహచరులు, స్కూల్ టీచర్లు మొత్తం పన్నెండు మంది హాజరయ్యారు. సహజమార్గం యొక్క ప్రాధాన్యత, అది ఆధ్యాత్మిక వికాసాన్ని సమతుల్యమైన మనుగడతో కలిపి ఎలా తీసుకు వస్తుంది అనే విషయాన్ని నాసిక్ సెంటర్ ఇన్చార్జ్ సోదరి అనసూయ రామచంద్రన్ వివరణపుర్వకంగా ఉదాహరణలతో అందరికీ తెలియచెప్పారు. వ్యక్తిగత అనుభవాలు, సందేహాలకు సంభందించిన అనేక ప్రశ్నలు తలెత్తాయి. పాల్గొన్నవారు అన్ని ఆధ్యాత్మిక విభాగాలలో క్షుణ్ణమైన ఉత్సాహాన్ని కలిగి ఉన్నారని నిరూపించుకున్నారు. పాల్గొన్న వారిలో కొందరు స్థానిక ప్రిసెప్టర్ల చిరునామాలను తీసుకున్నారు.

## ఫెసిలిటేటెడ్ వర్క్ షాప్

### ముంబై, మహారాష్ట్ర



"విషయం కన్నా ప్రవర్తన అతి ముఖ్యం"

"ఫెసిలిటేషన్" అనే ప్రభావవంతమైన పద్ధతిని ఉపయోగిచి అక్టోబర్ 2011 లో క్షుణ్ణమైన ఒక శిక్షణను 65 మంది భారతదేశ, విదేశీ అభ్యాసులకు ఇవ్వడం జరిగింది. ఈ పద్ధతి మనపై నమ్మకాన్ని పెంపొందించే చిన్న బృందాలతొ కలసి పనిచేయడాన్ని ప్రోత్సహిస్తుంది. పరస్పర విశ్వాసం, మన్నన లతో కూడిన వాతావరణం ఏర్పడి, పాల్గొన్న ప్రతీ ఒక్కరి హృదయాలు తెరచేటట్లు చేస్తుంది. (మైకులలో ప్రసంగాలను ఇవ్వడం కాకుండా) ఈ ఇన్టెరాక్షన్ సూక్ష్మం గా ఉండి ఆశ్రమ వాతావరణాన్ని పోలి ఉంటుంది.

ఈ విధానాన్ని ఉపయోగించి ముంబై, పూనే బృందం వారు రెండు వర్క్ షాప్ లను "సంసర్గము మరియు సోదరతత్వము" అన్న అంశము పై అభ్యాసీలకు నవంబర్ 20 న 65 మందికి, డిసెంబర్ 4 న 36 మంది ప్రిఫెక్టులకు లకు నిర్వహించారు.

8 –12 మంది గల చిన్న చిన్న బృందాలలో సూచనలను ఉపయోగిస్తూ భావవ్యక్తీకరణకు సహజమైన సోదరభావనను ఉపయోగించి చాలా ఇన్టెరాక్షన్ లు జరిగాయి. స్వీయాలోచనను కలిగించే విషయాలను "విస్పర్స్ ఫ్రం ది బ్రైటర్ వర్ల్డ్, మాస్టర్ గారి రచనలనుండి అధిక సంఖ్యలో తీసుకోవడం జరిగింది. పాల్గొన్నవారిలో చాలా మంది అందించిన అభిప్రాయాలు ఎంతో ఉన్నతంగా అనుకూలంగా ఉన్నాయి. చాలా వరకూ ఆలోచించడం, తెలుసుకోవడాలకు స్వల్ప ప్రాధాన్యత నిచ్చి, ఆరవ నియమం అయిన సోదరబావన ను అనుభూతి చెందడం పై ఆధారపడి ఈ కార్యక్రమం జరిగింది.



## పరిపూర్ణతకు సరైన సమయం





### వాశి, ముంబై

ముంబై, వాశి ప్రాంతం చుట్టుప్రక్కల నివశిస్తున్న అభ్యాసీలు నెలలో ప్రతీ రెండవశనివారం గెట్ టు గెదర్ ఏర్పాటు చేసుకుంటుంటారు. మొదటి గెట్ టు గెదర్ "ప్రార్దన" పై సో. రమణయ్య ఇంట్లో జరిగింది. ఈ అంశం పై సామూహిక చర్చలు జరిపి ముఖ్యాంశాలను రాసుకోవడం జరిగింది. ప్రతీ ఒక్క అభ్యాసీ చదవడం, ఒకటి రెండు నిమషాల పాటు మాట్లాడడం జరిగింది. పది నిమషాల పాటు హృదయపూర్వకమైన ప్రార్దనా ధ్యానంతో ఈ కార్యక్రమం ముగిసింది.

వివిధ అంశాలతో ప్రతి అభ్యాసీ ఇంటా ఈ గెట్ టు గెదర్ లను జరపాలని ప్రణాళిక చేసుకున్నారు. సహజమార్గ సాధనా అంశంతో ప్రారంభించి తరవాత సహజమార్గ సునిశితమైన బోధనలను అంశాలుగా తీసుకోవాలని నిర్ణయించారు.

### గుల్బర్గా, ఉత్తర కర్ణాటక

నవంబర్ 7 సోదరులు మహేష్ దేష్ పాండే ఇంట ఇరవై మంది అభ్యాసీలతో ఒక గెట్ టు గెదర్ జరిగింది. మాస్టర్ గారి ప్రసంగం – " purposeful and systematic practice " ప్రసంగపు వీడియోను తరవాత విశ్వప్రార్దనను చూపడం జరిగింది. టీ విరామ సమయాన అభ్యాసీల నడుమ మాటల సంధర్భంలో సామాన్యమైన చర్చలు జరిగాయి. అంతటా అమితమైన ఆనందంతో, స్నేహపూర్వకంగా అలుముకుని ఉన్న వాతావరణంలో అభ్యాసీలు మాస్టర్ గారి సాన్నిధ్యాన్ని అనుభూతి చెందారు.

### వడోదరా, గుజరాత్

డిసెంబర్ 17, 2011న 'patience is character' ను చర్చించి అమలుపరచడానికై అభ్యాసీల బృందం వడోదరా సుందర్వన్ సొసైటీ నందు సమావేశమయ్యారు. అంతకు పూర్వం జరిగిన "ప్రవర్తన" అన్న అంశంతో ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టే ముందుగా నిశ్శబ్దంగా ప్రార్దనతో మాస్టర్ గారితో అనుసంధానం ఏర్పరచుకున్నారు. సదస్సు జరుగుతుండగా ఇది వరలో జరిగిన పరిస్థితులలో తమ పూర్వ వైఖరులను గుర్తుతెచ్చుకోసాగారు. వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరూ తమ తమ స్వభావాలలో నిర్మాణాత్మకమైన 'మార్పు' రావడానికి తప్పక ప్రయత్నం చేయాలనే భావన అందరిలో కలిగింది. అంతరంగంలో, బాహ్యంలో రెండింటా సమతుల్యతను సాధించడానికి తాము ప్రయత్నం చేయడం ద్వారా హృదయాలు తెరవబడి అందరి పట్ల అవగాహనతో కరుణతో ప్రవర్తించగలమని అన్నారు. అనుకూల వైఖరితో శరణాగతి భావనతో పరిస్థితిని చక్కదిద్దుకోగలమని భావించారు. క్లుప్తంగా చెప్పాలంటే, 'character' Werner Erhard మాటల్లో, "అన్ని వేళలా అన్ని పరిస్థితులలో మన జీవితాలను ఉన్నతంగా మార్చగలిగే మనకున్న శక్తి"!

మన జీవితంలో ప్రతీ క్షణం మన ఆలోచనలు, సూచనలు సూక్ష్మతరంగా ఉండేటట్లుగా మన దృష్టి ఉంచాలనే భావనతో ఈ సదస్సు ముగిసింది. అలా ఉండడం ద్వారా అంతరంగంలో తేలికతనం సృష్టించబడి నిశ్శబ్దతత, ప్రశాంతతలు మనలో చోటు చేసుకుంటాయి.

## చెన్నై యూత్ మీట్



### నాట్రంపల్లి ఆశ్రమం

18 – 30 సంవత్సరాల వయస్సు గల అభ్యాసీలకు ఒక గెట్ టు గెదర్ ను అక్టోబర్ 15 –16 తేదీలలో ఏర్పాటు చేయగా ఏభై ఐదు మంది ఔత్సాహిక యువత 'spiritual journey' అంశంగా గల ఈ మీట్ లో పాల్గొన్నారు. చెన్నై నుండి నాట్రంపల్లి కి బస్ ప్రయాణం తో ఈ మీట్ ప్రారంభమయ్యింది. ఐదుగురు ప్రశిక్షకులు కూడా ఈ సదస్సులో పాల్గొన్నారు.

నాట్రంపల్లి గ్రామంలో ఉదయం మార్నింగ్ వాక్ తో ఈ కార్యక్రమం మొదలుపెట్టారు. సమావేశంలో "Spiritual Edifice": పై ఒక ప్రజంటేషన్, తరవాత మాస్టర్ గారి కార్యంలో అభ్యాసీ పాత్ర గురించి చర్చ జరిగాయి. వినోదముతోకూడిన, నేర్చుకోతగిన వివిధమైన గ్రూప్ కార్యక్రమాలు నిర్వహించారు. "Relation Ship with master" పై ఒక సెషన్ , మాస్టర్ గారి పట్ల ప్రేమను ఎలా వృద్ధి చేసుకోవాలి అన్న వాటిపై దృష్టి సారించారు. సహజమార్గ సాహిత్యంపై క్విజ్, గ్రూప్ ఫన్ గేమ్ లు అందరిలో ఉత్సాహాన్ని కలిగించాయి. గార్డెన్ లో ఏదో ఒక పని లో అందరూ పాల్గొనడంతో ఈ కార్యక్రమం ముగిసింది.

మాస్టర్ గారి ఫొటోలను పాల్గొన్నవారందరకూ ఇవ్వడం జరిగింది. నాట్రంపల్లి నిర్మల ఆశ్రమం లోని ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఆస్వాదించి ఈ కార్యక్రమంతో నూతనోత్తేజాన్ని అందరూ పొందారు.







## వర్క్ షాప్ ఆన్ హ్యూమన్ ఇంటిగ్రేషన్
### గ్వాలియర్, మధ్యప్రదేశ్

గ్వాలియర్ సెంటర్ లో అక్టోబర్ 14 –16 తేదీలు, జోనల్ స్థాయిలో హ్యూమన్ ఇంటిగ్రేషన్ పై మూడు రోజుల శిక్షణా సదస్సును ఏభైనాలుగు మందికి ఏర్పాటు చేశారు. 14 తేదీ న అభ్యాసీలు తమ పేర్లను నమోదు చేసుకోవడం, వ్యక్తిగత సిట్టింగ్ లను తీసుకోవడం జరిగింది. సాయంకాలం సత్సంగం తరవాత సోదరులు. నారంగ్ సింగ్ అందరికీ ఆహ్వానాన్ని పలుకుతూ మాట్లాడారు.

మరునాడు హోషంగాబాద్ నుండి వచ్చిన సోదరులు కమల్ వాధ్వా, సోదరులు యోగేష్ ఖండేల్వాల్ , సోదరులు రామ్ కిషోర్ లు సౌభతృత్వాన్ని తెలియచేసే "one world one humanity" అంశాన్ని ఎంచుకుని దానిపై ఒక సమావేశాన్ని నిర్వహించారు. భోపాల్ నుండి వచ్చిన సోదరులు ఆర్ కె శ్రీవాస్తవ, వారి బృందం వారు "character formation" అంశం పై సదస్సును జరిపారు. ఈ సమావేశాలు అందరినీ కలుపడమే కాకుండా పాల్గొన్నవారు తమ అంతరంగాలను శోధించుకునేటట్లుగా ఉన్నాయి. సాయంకాలం సమయాన్ని వ్యక్తిగత సిట్టింగ్ లకు, సత్సంగానికి, ఒక సాంస్కృతిక కార్యక్రమానికి, కేటాయించి రాత్రి తొమ్మిది గంటలకు విశ్వప్రార్థన ను కూడా జరిపారు.

16 వ తేదీ ఉదయం సత్సంగం తరవాత సోదరులు శిరీష్ "dil ki awaaz - 2007" పుస్తకంలోని కొన్ని పేజీలను చదివి అందరికీ వినిపించారు. Z I C సోదరులు వికల్ప్ అభ్యాసీలను ఉద్దేశిస్తూ మాట్లాడి వారిని ప్రోత్సహించారు. శిక్షణ ను తీసుకుంటున్న వారు జరుగుతున్న ఆశ్రమ నిర్మాణ పనులను వీక్షించారు. ముగింపు సదస్సు ను గ్వాలియర్ నుండి వచ్చిన సోదరులు శివ కుమార్, బృందం వారు 'developing a link with him' అంశం పై నిర్వహించారు. సోదరులు శివకుమార్, మనూ చోప్రా, సోదరి. వందనలు ఈ కార్యక్రమానికి ఆధ్వర్యం వహించారు.

## స్పోర్ట్స్ డే
### పూణే, మహారాష్ట్ర

సోదరులు రామ్‌నాథ్ చొరవ తీసుకుని వారాంతాన్ని అత్యద్భుతంగా వివిధ ఆటపాటలతో నాందేడ్ ఆశ్రమంలో అక్టోబర్ 8 –9 తేదీలలో జరిపారు. మొదటి రోజు కేవలం యువతకు

(18– 30) సంవత్సరాల వారికి, రెండవ రోజు పిల్లలకు, ముప్ఫై సంవత్సరాలు పై బడిన వారికి కేటాయించారు.

పోస్టర్లు, వివిధ ఆటలను ఆడుతున్న మాస్టర్ ఫొటోలు, కొటేషన్లు, బెలూన్లు, అన్నింటినీ సిద్ధం చేశారు. శనివారం అత్యంత ఉత్సాహంతో అందరూ క్రికెట్ ఆటను ఆడడం మొదలుపెట్టారు. ఈ ఆట వారిలోని ఆటంకాలను, అవరోధాలను అడ్డుతొలగించింది. అదే విధంగా లెమన్ రేస్, బుక్ బ్యాలెన్సింగ్ రేస్, క్యారెమ్స్, చెస్ ఆటలను అందరూ ఆడారు. అందరికీ వాలంటీర్లు మధ్యాన్న భోజనాన్ని, ఫలహారాలను తయారు చేశారు.

ఆదివారం సత్సంగం తరవాత ముప్ఫై ఏళ్లు పై బడిన వారితో ఇవే ఆటలను ఆడించారు. ఈ కార్యక్రమాలు అభ్యాసీలకు ఆటల పట్ల చైతన్యాన్ని కలిగించి వారి నడుమ సమైక్యత, సౌభతృతాన్ని కలగచేసింది.



## పిల్లల కార్యక్రమాలు
### బరేలీ, మధ్యప్రదేష్

బరేలీ సెంటర్ ఒక మూడు రోజుల కార్యక్రమాన్ని 10-16 సంవత్సరాల వయస్సు వారికి నవంబర్ 14 -16 తేదీలలో ఏర్పాటు చేశారు. డాక్టర్ జీ యం భట్నాగర్ సదస్సును ప్రారంభిస్తూ ప్రాచీన సాహిత్యంలోని విలువలను మరలా మనం తెలుసుకోవాలని మాట్లాడారు. ఈ కార్యక్రమం మిషన్ ప్రార్థనతో ప్రారంభమైంది. సాయంకాలం 3–6 గంటల మధ్య సమయంలో జరిగేది. ఈసదస్సుకు 'Self Awareness and Self Management ', We are all one and the same ", " Health and Harmony ", "Truth and Courage", వంటి అంశాలను ఎంపిక చేశారు. మూడు రోజుల్లో సో.సంజీవ్, ప్రవీణ్, రవీంద్ర, సోదరి బిమలా, షషి, మిగతా వాలంటీర్ల సహకారంతో డ్రాయింగ్, పేయింటింగ్, క్విజ్, సింగింగ్, వంటి వాటిని నిర్వహించారు. Railway protection force, health and preventive measures , vending mechine and its applications, (RPF) వీటి పని తీరు పై మాట్లాడిన మాటలు పిల్లలకు ఎంతో సమాచారాన్ని అందించాయి. కల్నల్. నితీష్ దేశం పట్ల ప్రేమ, దేశభక్తి, జాతీయగీతం పుట్టుక, గౌరవం, సాహసం, నాయకత్వం, అలానే నైతిక విలువలను మనస్సుకు హత్తుకునే విధంగా క్లిప్పింగ్స్ తో చూపారు. మొత్తంగా చెప్పాలంటే పిల్లలు ఈ కార్యక్రమంలో ఉత్తేజాన్ని పొంది చైతన్యవంతులయ్యారు.

### తిరుప్పూర్, తమిళనాడు

నవంబర్ 14 చిల్డ్రన్స్ డే తిరుప్పూర్ చెట్టిపాలెయం ఆశ్రమం నందు భారీ ఎత్తున జరిగింది. ఇతర సెంటర్ల నుండి పిల్లలు అధిక సంఖ్యలో హాజరవ్వాలనే ఉద్దేశ్యంతో ఈ వేడుకకు సంభందించిన ఆహ్వానపత్రికలను ముందుగానే అందరికీ అందచేయడమైనది.

ఈ కార్యక్రమం సాయంకాలం 5 గంటలకు వారి వయస్సుల ఆధారంగా పాల్గొనాలనుకున్న వారందరితో పిల్లల ఆటలతో ప్రారంభమయ్యింది. సో.సుందరేసన్ సహజమార్గంపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఒక క్విజ్ ను నిర్వహించారు. ఈ క్విజ్ లో ప్రేమ, క్రమశిక్షణ, నైతికత అంశాలపై ప్రశలు ఉన్నాయి. జోనల్ ఇన్‌చార్జ్ సో టి వి విశ్వనాథ్ రావ్, ఆశ్రమ మేనేజర్ సో. సుబ్బరత్నియం, సో. మరప్పాన్, సోదరి సరళ పిల్లలకు స్వీట్స్ ను పంచారు. పిల్లలతో పాటుగా వచ్చిన తల్లితండ్రులందరకూ రాత్రి భోజనాలను ఏర్పాటు చేశారు. మిషన్ కార్యక్రమాలను పెద్దలందరూ మెచ్చుకున్నారు. కొద్ది మంది మాత్రమే సాధనను మొదలుపెట్టాలనే ఉత్సాహాన్ని తెలిపారు. ఆధ్యాత్మిక వాతావరణంలో ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు ప్రాముఖ్యాన్ని తెలుసుకుని భవిష్యత్ లో ఇటువంటివి తరచూ ఏర్పాటు చేయాలనే తమ కోరికను చాలా మంది వ్యక్తపరచారు.

# ఫుల్ డే కార్యక్రమాలు


కడప


మంగుళూరు

## కడప, ఆంధ్రప్రదేశ్

డిసెంబర్ 4, 2011 నాడు ఆంధ్రప్రదేశ్, కడప సెంటర్ నందు ఫుల్ డే కార్యక్రమం జరిగింది. కాన్స్టెంట్ రిమెంబరెన్స్ ప్రస్తుత సంచికలో వచ్చిన' క్యారెక్టర్ ఫార్మేషన్', రియల్ సాధన' అంశాలను ఎంపిక చేసిన ఈ కార్యక్రమానికి సుమారు 31 మంది అభ్యాసీలు హాజరయ్యారు. ఇంగ్లీష్ రాని వాళ్ళు తెలుగులో నిర్వహించిన ఈ కార్యక్రమం లో జరిగిన చర్చలద్వారా ఎంతో లబ్ధిని పొందామని అన్నారు.

ప్రతీ ఒక్కరితో సహజమార్గ ప్రాధాన్యతను పంచుకోవడం ద్వారా సోదర సోదరీ లందరకూ జీవితలక్ష్యాన్ని చేరడంలో అవకాశాన్ని కలిగించడం అనే అంశాన్ని ప్రదర్శిస్తూ పిల్లలు ప్రదర్శించిన ఒక నాటకంతో ఆ రోజు కార్యక్రమాలు ముగిసాయి.

## మంగుళూరు, దక్షిణ. కర్ణాటక

'మై మాస్టర్' అంశాన్ని తీసుకుని డిసెంబర్ 4 , 2011 మంగుళుర్ సెంటర్ ఫుల్ డే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. అభ్యాసీలను ఈ అంశం పై ముందుగా సిద్దం కావలసినదిగా కొద్ది వారాల ముందుగా వారిని కోరడమైనది. సత్సంగం తరవాత మాస్టర్ గారి ప్రసంగపు సిడీ ప్రదర్శన జరిగింది. 'నాగురువర్యులు' పుస్తకానికి సంభందించి న అంశాలపై ముందుగా సిద్దమై ఉన్న అభ్యాసీలు ఆయా అంశాలపై మాట్లాడారు. మనప్పాక్కంలో జరిగిన యూరోపియన్ సెమినార్ డి వి డి ప్రదర్శన మధ్యాన్నం జరిగింది. తరవాత ముంబై నుండి వచ్చిన యువత సత్సంగ్ ప్రాధాన్యత పై ఏర్పాటు చేసిన ఒక శిక్షణా కార్యక్రమం జరిగింది.

సమావేశం ప్రార్దనతో ప్రారంభమయ్యి అభ్యాసీలు ఇద్దరు ఇద్దరుగా గా జత చేరి క్రమబద్దంగా సత్సంగానికి రాకపోవడానికి గల కారణాలను ఆత్మావలోకనం చేసుకున్నారు. ఈ విషయం పై తమ భావనలను గ్రూప్ అందరితో పంచుకున్నారు. సత్సంగాల ప్రాధాన్యత గురించి మాస్టర్ గారి ప్రసంగాలను చూపారు. తరవాత చర్చలు, అంతర్ముఖంగా స్వీయావలోకనం జరిగాయి.

## విరుధ్ నగర్, తమిళనాడు

అక్టోబర్ 16 న 40 మంది అభ్యాసీలు స్దానిక సెంటర్ లనుండి విరుధ్ నగర్ ఆశ్రమం,. చిన్నవళ్ళిక్కులమ్ నందు జరిపిన ఫుల్ డే కార్యక్రమానికి హాజరయ్యారు. ఉదయం 7.30 సత్సంగం తరవాత అల్పాహారం ఏర్పాటు చేసారు. అభ్యాసీలు కార్యక్రమాలు ఎప్పుడు మొదలవుతాయా అని ఆత్రుతతో ఎదురు చూడసాగారు. ముందు సెలలో జరిగిన ఫుల్ డే కార్యక్రమంలో జరిగిన చర్చలను కొనసాగిస్తూ అభ్యాసీలు గ్రూప్ లుగా విడివడి, ఒక్కో గ్రూప్ "change your self as better abhyasi " అంశాన్ని చర్చించారు. గ్రూప్ లీడర్లు అందరి భావనలను సంక్షిప్తపరచారు.



విరుధ్ నగం


బెల్లారీ

ఈ చర్చలలోఎన్నో భావనలు పుట్టుకొచ్చాయి. ఈ కార్యక్రమంలో మాస్టర్ గారి సాన్నిధ్యాన్ని, మార్గదర్శకాన్ని అనుభూతి చెందామనే వాస్తవాన్ని అభ్యాసీలు వ్యక్తం చేశారు. సాయంత్రపు సత్సంగంతో ఆ రోజు కార్యక్రమం ముగిసింది.

## హుబ్లి, ఉత్తర కర్ణాటక

నవంబర్ 13 న యువత తయారు చేసి, సాధన చేసిన కార్యక్రమాన్ని ఒక దానిని ప్రదర్శించారు. సత్సంగం, అల్పాహారం తరవాత ఔత్సాహిక అభ్యాసీల నడుమ సహజమార్గం గురించి ఒక చర్చ జరిగింది. రెండు గంటల సేపు జరిగిన ఈ చర్చ వినోదాత్మకంగా, అలాగే విజ్ఞానవంతంగా ఉంది.

సహజమార్గానికి సంభందం లేని స్లైడ్స్ ను చూపి వాటిలో మనకు అనుకూలమైన వాక్యాన్ని పోల్చవలసినదిగా గ్రూపులను విభజించారు. మధ్యాన్న భోజనం తరవాత వివిధ మతాల పెద్దలు చెప్పినవి అన్నీ ఒక్కటే అనే వాస్తవాన్ని వెలికితీసే ఒక రూపకాన్ని యువత ప్రదర్శించారు. ఈ రూపకాన్ని బ్యాక్ గ్రౌన్డ్ మ్యూజిక్ తో విజువల్స్ తో చూపారు. ప్రతీ ఒక్కరూ ఈ రూపకాన్ని ఎంతో ఆస్వాదించారు.

## బెల్లారీ , ఉత్తర కర్ణాటక

నవంబర్ 6 న అభ్యాసీలు , పిల్లలు ఉదయం సత్సంగం తరవాత శృతి గార్డెన్ కు వెళ్ళారు. క్రైస్ట్ ఖరగ్ పూర్ లో జరిగిన క్యారెక్టర్ ఫార్మేషన్ శిక్షణకు బెల్లారీ నుండి హాజరయిన ముగ్గురు అభ్యాసీలు ఆ కార్యక్రమం గురించి, ఒక శిక్షణా కార్యక్రమంలో పాల్గొనవలసిన ప్రాధాన్యత గురించి వివరించారు. తరవాత " పిక్ అండ్ స్పీక్ " యాక్టివిటీ లో అందరూ పాల్గొన్నారు. మధ్యాన్న భోజనానంతరం పిల్లలు ఒక క్విజ్‌ను , సాంస్కృతిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సాయంకాలం 4 గంటల సత్సంగంతో ఈ కార్యక్రమం ముగిసింది.



## లయ యోగాశ్రమం ప్రారంభోత్సవం

సర్‌నాథ్, వారణాశి

2011, 4 డిసెంబర్ నాడు మాస్టర్ చెన్నై, వారణాశి మధ్య శాటిలైట్ లింక్ ద్వారా లయ ఆశ్రమ ధ్యానమందిరాన్ని ప్రారంభించారు. సెక్రటరీ, సోదరులు ఉమాశంకర్ బాజ్ పాయ్, జస్టిస్ ఆర్ ఆర్ కె చతుర్వేది, సోదరులు ఆశిష్ సింగ్, సోదరులు ఏ కె గార్గ్, సోదరులు పై యన్ ప్రసాద్ లు ఆ సమక్షంలో ఉన్నారు.

సాయంకాలం 6.30 లకు సుమారు 1000 మంది అభ్యాసీలు ధ్యానమందిరంలో హాజరయ్యారు. మాస్టర్ గారు తెరపై కనిపించగానే హాలంతా చప్పట్లతో మారు మోగింది. మాస్టర్ గారిని చూడగానే ప్రతీ ఒక్కరూ ఎంతో ఆనందించారు. సోదరులు బాజ్ పాయ్ ని శిలాఫలకాన్ని ఆవిష్కరణ చేయమని ఆదేశించి బాబూజీ మహరాజ్ కు ధ్యానమందిరాన్ని అంకితం చేశారు. మందిరాన్ని ధ్యానానికి ఉపయోగించుకోవలసినదిగా అభ్యాసీలకు అనుమతిని ఇచ్చారు. "సహజమార్గం ప్రేమ మార్గం. ఈ ప్రదేశాన్ని మనము ఆధ్యాత్మిక అభివృద్ధి కొరకు ఉపయోగించాలి. సహజమార్గంలో ద్వేషానికి తావు లేదు." అని అన్నారు. వీడియో కమ్యూనికేషన్ ఈ పద్ధతి తో ఈనాటి వైజ్ఞానికయుగంలో మనము ఎన్నటికీ ఒక్కటే, వేరు కాదని వ్యాఖ్యానించారు.

వారణాశి సెంటర్ ఇన్ చార్జ్, డా. ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ అందరికీ ఆహ్వానాన్ని పలుకుతూ మాస్టర్ తమ ఆశీస్సులను అందించినందుకు కృతజ్ఞతను వ్యక్తం చేశారు. సో.బాజ్ పాయ్ మాట్లాడుతూ ప్రేమ ప్రాముఖ్యాన్ని విశదీకరించారు. సో. బి .పి .సిన్హా లయ ఆశ్రమాన్ని గురించి సంక్షిప్తంగా వివరించారు. ఇక రెండవ సమావేశంలో ఇతర సెంటర్ ల నుండి వచ్చిన అభ్యాసీలు మాట్లాడిన తరవాత సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం సాయంకాలం సత్సంగాన్ని నిర్వహించారు.

# ప్రకటనలు

### చెన్నై – నూతన సెంటర్ ఇన్ చార్జ్

చెన్నై ఇప్పుడు కొత్త జోన్ (2C) గా మార్చి సోదరులు . కెప్టెన్ వినీత్ సింగ్ రణావత్ ను సెంటర్ ఇన్ చార్జ్ గా నియమించారు.

### ఎకోస్ న్యూస్ లెటర్ కొరకు అనువాదకులు

భారతదేశంలో తొమ్మిది బాషలలో వస్తున్న ఎకోస్ న్యూస్ లెటర్ ను ఏ బాషలో కైనా అనువాదం చేయదలచిన అభ్యాసీలు దయచేసి ఈ క్రింది ఈ మెఇల్ కు తమ వివరాలను తెలపగలరు. in.news letter@srcm.org

### సభ్యత్వం కొరకు ఈ మెయిల్ ఐ డి లు


యాహూ , రీడిఫ్ మెయిల్స్ కు న్యూస్ లెటర్ ను మేము పంపేటప్పుడు ఆ సర్వర్స్ తో మాకు సమస్య లు ఎదురవుతున్న విషయాన్ని దయచేసి గమనించగలరు. మీరు న్యూస్ లెటర్ ను యాహూ లేదా రీడిఫ్ మెయిల్ తో సబ్స్క్రైబ్ చేసి ఉన్నట్లయితే , దయచేసి దాన్ని రద్దు చేసి మరే ఇతర మెయిల్ తో మరలా సబ్స్క్రైబ్ చేయవలసినదిగా కోరుతున్నాము. మీకు కలిగించిన ఈ అసౌకర్యానికి చింతిస్తున్నాము.

### మనపాక్కానికి ప్రయాణం


రష్యా నుండి వచ్చే అభ్యాసీలకు అలాగే పూర్వపు CIS దేశాలకు బాబూజీ మెమోరియల్ ఆశ్రమం, మనప్పాక్కం లో ఒక సెమినార్ ను 2012 జనవరి 17 –24 తేదీలలో నిర్వహించబోతున్నారు. ఈ సెమినారును దృష్టిలో ఉంచుకుని ఈ తేదీలలో మనప్పాక్కానికి రాతలచి ఏర్పాట్లు చేసుకున్న ఇతర సెంటర్ ల అభ్యాసీలు దయచేసి తమ ప్రయాణాన్ని రద్దు చేసుకోవలసినదిగా కోరడమైనది.

# నూతన ప్రచురణలు


మాస్టర్ గారు మనపాక్కం ఆశ్రమం నందు ఈ క్రింది ప్రచురణలను విడుదల చేశారు.





స్పిరుట్యువల్ హైరార్కీ పబ్లికేషన్ ట్రస్ట్ వారు 2010 డిసెంబర్ మనప్పాక్కం నందు ఏర్పాటు చేసిన యూరోపియన్ సెమినార్ ను అందంగా సెల్యులాయిడ్ పై చిత్రీకరించి 'Heaven'(DVD) పేరుతో ప్రత్యేకంగా రూపొందించి అందచేసారు.




ప్రిన్సిపుల్స్ ఆఫ్ సహజ్ మార్గ్ వాల్యూం 12 తమిళం




ప్రిన్సిపుల్స్ ఆఫ్ సహజ్ మార్గ్ వాల్యూం 14, తెలుగు




హార్ట్ స్పీక్ 2002 ,వాల్యూం 2, ఇంగ్లీష్




ఫ్రూట్ ఆఫ్ ద ట్రీ – మరాఠీ

# పూణే ఆశ్రమం

## కాంతికేంద్రం

"ఆనందం – నిజమే, మనం తప్పక ఆనందంగా ఉండాలి. కానీ కేవలం ఉత్సవ సమయాలలో, కొన్ని తీరిక వేళల్లో, మీ ముందు పాన్షెట్ సరస్సు ఉండి, అస్తమిస్తున్న సూర్యుని చూడగలిగినందుకు ఆనందం చెందడం కాకుండా అభ్యాసి అన్ని వేళలా ఆనందంగా ఉండాలి అని తన చాలా సందేశాలలో మాస్టర్ అన్న విషయాన్ని మనం మరచిపోతున్నాము.అద్భుతం ! నిజంగా చెప్పాలంటే ఎప్పుడైతే మన హృదయలలో గల ఆంతరంగిక ప్రకృతిని తప్పక ప్రేమిస్తూ, బాహ్య ప్రకృతి దాని యొక్క ప్రతిబింబం మాత్రమే అని లేక అది కేవలం లోపల ఉన్న ప్రకృతి యొక్క ప్రతిబింబం కాగలదని మనం విశ్వసించినప్పుడే మనం నిజమైన ప్రకృతి ప్రేమికులం కాగలం."

సహజమార్గ కుటుంబం పూణే చుట్టుప్రక్కలా వృద్ధి చెందుతున్న కొద్దీ ఆశ్రమ ఆవశ్యకత ఆలోచన కలగసాగింది. మాస్టర్ గారికి 2001 లో ఆశ్రమనిర్మాణం కొరకు ప్రతిపాదనను అందచేయగా ఆయన వెంటనే అందుకు అంగీకరించారు.

2001 జనవరి న భూమి రిజిష్టర్ అవ్వగా 2004 సంవత్సరం మొదట్లోనే ఆశ్రమ వసతిసదుపాయాల నిర్మాణం పూర్తి అయ్యింది. చిల్డ్రన్ సెంటర్ మాత్రం

2004 జూలై నాటికి కట్టడం జరిగింది. సింహగడ్ రోడ్డుకు సమీపంలో ప్రశాంత వాతావరణంలో 3919 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ ఆశ్రమం ఉంది.

ఆశ్రమానికి దగ్గరలో నీటి వసతి ఉన్నందున అక్కడ వాతావరణం చాలా చల్లగా, ప్రశాంతంగా, నిశ్శబ్దంగా ఉంటుంది. పూణే రైల్వే స్టేషన్ కు 15 కిలోమీటర్ల దూరంలో, రోడ్డు మార్గానికి, పబ్లిక్ రవాణా వసతికి సమీపాన ఆశ్రమం ఉన్నది.

పాన్షెట్ ఆశ్రమానికి కేవలం 10 కిలోమీటర్ల దూరంలో నాందేడ్ ఆశ్రమం ఉన్నందున అభ్యాసీ వాలంటీర్లకు రెండు చోట్లా తమ పనులను నిర్వర్తించడానికి అనుకూలంగా ఉంది.

మాస్టర్ 2004 ఫిబ్రవరి న ఇకడికి విచ్చేసి ముగింపు దశలో ఉన్న నిర్మాణ పనులను పర్యవేక్షించారు. సెంటర్ ఇన్ చార్జ్ కు నిర్మాణం పూర్తి అవ్వగానే సత్సంగాల నిర్వహణకు ఆదేశాల నిచ్చారు. ఇక్కడ మొదటి సత్సంగాన్ని 2004 ఏప్రెల్ 4 వ తేదీన నిర్వహించారు.

ఆశ్రమ ధ్యాన మందిరము దాదాపు 2325 చదరపు అడుగులతో సుమారు

250 మంది అభ్యాసీలకు వసతి కలిగిస్తుంది. 2009 లో మరో 200 అభ్యాసీలకు సరిపడేందుకు తాత్కాలికమైన ఒక కట్టడాన్ని నిర్మించడం జరిగింది. కిచెన్, చిల్డ్రన్స్ సెంటర్, టాయ్లెట్ బ్లాక్, కార్ పార్కింగ్ ఏరియా, ఆశ్రమాన్ని నిర్వహించే వ్యక్తికి మొదటి అంతస్థులో ఒక గది మొదలైన సదుపాయాలు కూడా ఇక్కడ ఉన్నాయి. భవనాల చుట్టూ వివిధ రకాల పండ్ల చెట్లు, పచ్చటి లాన్లు కూడా ఉన్నాయి.

పూనే వచ్చినప్పుడల్లా మాస్టర్ గారు ఈ ఆశ్రమంలో సత్సంగాలను నిర్వహించారు. భవిష్యత్ లో మిషన్ వృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఆశ్రమం మెయింటెనెన్స్ కమిటీ ఆశ్రమ సదుపాయాలను పెద్ద ఎత్తున విస్తృత పరచాలనే తమ ఆలోచనను మాస్టర్ గారి అనుమతి కొరకు వారి ముందుంచడం జరిగింది.















To download or subscribe to this newsletter, please visit http://www.sahajmarg.org/newsletter/india For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org

© 2011 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved. "Shri Ram Chandra Mission", "Sahaj Marg", "SRCM", "Constant Remembrance" and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.This Newsletter is intended exclusively for the members of SRCM. The views expressed in the various articles are provided by various volunteers and are not necessarily those of SRCM.